ఉపాధ్యాయ వృత్తి విలువైనది

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ టౌన్, మార్చి 14 : ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండలంలోని రుద్రసముద్రం యూపీఎస్‌లో గురువారం స్వపరిపాలన దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉత్తమమైన సమాజాన్ని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందన్నారు. విద్యార్థులు పాఠశాల నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని అందుకు అనుగుణంగా ముందుకుసాగాలని సూచించారు. అంతకుముందు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటివారికి పాఠ్యాంశాలు బోధించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో హెచ్ఎం సుహాసిని, ఉపాధ్యాయులు రమా మహేశ్వరి, వెంకట్రాములు, ఆంజనేయులు, అనిత, ప్రమీల ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మరికల్, మార్చి 14 : మరికల్ మండల సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నర్వ మండలం లంకాలకు చెందిన నర్సింహులు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. అంత్యక్రియల కోసం రూ.10వేలు అందించారు.

మూసాపేటలో..

మూసాపేట, మార్చి 14 : మండలంలోని జానంపేట గ్రామానికి చెందిన ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు శివరాములు కుమారుడు వెంకటేశ్ 7వ తరగతి చదువుతున్నాడు. అయితే అతడికి మెదడువాపు వ్యాధి రావడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయిస్తున్నారు. విషయం తెలిసి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం దవాఖానకు వెళ్లి బాధితున్ని పరామర్శించారు. అదేవిధంగా వైద్యులతో మాట్లాడి వెంకటేశ్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. శివరాములుతో మాట్లాడుతూ ధైర్యం చెప్పారు.

కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు

- బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ

మాట్లాడుతున్న డీకే అరుణ

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 14 : దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే పరిస్థితే లేనప్పుడు రాహుల్‌గాంధీ ప్రధాని ఎలా అవుతారని.. ఆ పార్టీని ప్రజలు విశ్వసించరని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమె మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని తప్పుడు ప్రచారం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రైతుబంధు, నిరుద్యోగ భృతి, మహిళా భృతి, రుణమాఫీ, రూ.500 గ్యాస్ సిలిండర్ వంటివి ఇవ్వకపోయినా అన్ని గ్యారెంటీలు అమలు చేస్తున్నామని అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. పాలమూరు జిల్లా అభివృద్ధికి ప్రజలు తనను దీవించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పవన్‌కుమార్ రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

మూసాపేట(అడ్డాకుల), మార్చి 14 : భూ సమస్యలు ఉన్న ప్రజలను కార్యాలయం చుట్టు తిప్పుకుంటూ ఇబ్బందులకు గురి చేయొద్దని అడ్డాకుల తాసీల్దార్ మధుసూదన్‌గౌడ్ సూచించారు. గతంలో ఆయన గద్వాల జిల్లా ఏవోగా విధులు నిర్వహించి అడ్డాకుల తాసీల్దార్‌గా వచ్చారు. గురువారం ఆయన కార్యాలయంలో సిబ్బందితో ప్రత్యేకంగా ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధరణీలో పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తు తక్షణమే పరిశీలించి వాస్తవ నివేధికలు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ప్రతి రోజు కార్యాలయానికి వచ్చిన వెంటనే మొదటి విద్యార్థులు ఏవరైనా కుల, ఆధాయానికి దరఖాస్తులు పెట్టుకుంటే వాటిని పరిష్కరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయబ్ తాసీల్దార్ శ్రీధర్‌బాబు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

భూత్పూర్/ఊట్కూర్, మార్చి 14 : మండలంలోని జెడ్పీహెచ్ఎస్ కరివెన పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రెడ్‌క్రాస్ సంస్థ తరపున పరీక్షల నిమిత్తం గురువారం ప్యాడ్లను పంపిణీ చేశారు. అలాగే ఊట్కూర్ మండలవ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు పీఆర్టీయూ ఆధ్వర్యంలో గురువారం పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం రామచంద్రారెడ్డి, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, గౌరవాధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

భయాన్ని వీడి పరీక్షలు రాయాలి

మరికల్, మార్చి 14 : విద్యార్థులు భయాన్ని వీడి పరీక్షలను రాయాలని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు విజయ్‌కుమార్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని కన్మనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మి, సీఆర్‌పీ శివకుమార్, విద్యా కమిటీ చైర్మన్ నర్సింహులు పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం

రాజాపూర్, మార్చి 14 : మండలంలోని తిర్మలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం గురువారం నిర్వహించారు. హెచ్ఎం సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా పరీక్షలు ప్రశాంతంగా రాయాలని సూచించారు.

కృష్ణలో..

కృష్ణ, మార్చి 14 : మండలంలో గుడెబల్లూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం శంకర్, ఉపాధ్యాయులు స్వరూప, అర్జున్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, S.S. Gutta కి చెందిన M.A. Waheed S/o M.A. Rahman, aged 53 years, Occ: Govt. Employee, R/o H.No. 1-10-4/A1, S.S. Gutta, Mahabubnagar, **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential House plot an extent 226.60 sq. yards, (189.46 sq. meters) ward No.1, block no.10 situated within the limits of Shashab Gutta, Mahabubnagar Dist., **Bounded by: East:** H.No. 1-10-95/1, **West:** 12 ft road, **North:** 30 ft road, **South:** Plot of others.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Ekwaipally Village కి చెందిన Kothapally Divya W/o Kothapally Jagan Reddy, aed 42 years, Occ: House hold, R/o H.No.4-25, Ekwaipally Village, Jadcherla, Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential House plot No. 1-27/1, extent 200 sq. yards, block No.1, ground floor RCC plinth area 1157.06sq.fts., situated within the limits of Pedda Adirala Village, Ekwaipally gram panchayath, Jadcherla Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:** House of K. Ananth Reddy, **West:** House of B. Srisailam, **North:** 20 ft road and open plot of K.Jaipal Reddy, **South:** House of A. Manohar Reddy

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Badepally Village కి చెందిన Mohammed Imtiyaz Ahmed Khan S/o Md. Chand Khan, aged 43 years, Occ: Business, R/o H.No.6-27, Jawaharnagar, Badepally Village, Jadcherla, Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential House plot No.9, extent 376 sq.yards, in sy.no. 117/3/AA111, 117/1/E, 117/3/EEEE, 117/3/E/1, 117/6A, 117/3/EE2, 117/1/AA, 117/3/E1, 117/3/EE1, 117/3/AA/Voo, 117/1/E6, 117/3/E1/6&117/3/EE/1/6 situated within the limits of Bureddipally village, Jadcherla Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:** 40 ft road, **West:** Land of others, **North:** Plot no.10, **South:** Plot no.8

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

సాగు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మన్య నీర్ల కుంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

దేవరకద్ర, మార్చి 14 : మండలంలోని ప్రతి బీడు భూములకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని హజిల్లాపూర్ – మన్యంకొండ గుట్టల మధ్య ఉన్న మన్య నీర్ల కుంటను ఇరిగేషన్ అధికారులు, ఆయా గ్రామాలకు చెందిన రైతులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హజిల్లాపూర్ – మన్యంకొండ గుట్టల మధ్య ఉన్న మన్య నీర్ల కుంటను రిజర్వాయర్ నిర్మాణం చేపడితే దాదాపు 15 గ్రామాల్లోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. మన్య నీర్ల కుంటను 0.8 టీఎంసీ సామర్థ్యంతో చిన్న రిజర్వాయర్‌గా నిర్మాణం చేసేందుకు అనువైన స్థాలంగా ఇరిగేషన్ అధికారులు గుర్తించామన్నారు. దీంతో దేవరకద్ర, కౌకుంట్ల, మూసాపేట మండలంలోని వివిధ గ్రామాలకు చౌదర్‌పల్లి చెరువు నుంచి గ్రావిటి ద్వారా నీటిని తీసుకోని హజిల్లాపూర్, లక్ష్మీపల్లి, బస్వాయిపల్లి, ఇస్రంపల్లి రేకులంపల్లి, చక్రాపూర్, దాసర్‌పల్లి, వేముల, తణికిపూర్, కొమ్మిరెడ్డి పల్లి, రాచాల చెరువులకు నీరందించడంతో ఆయా గ్రామాల్లో 8వేల ఎకురాల ఆయకట్టు సాగులోకి వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేయాలి

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, మార్చి 14 : జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో విద్య, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనుల అమలు, పర్యవేక్షణ, బలోపేతం చేయడం, యూనిఫారాలు, మధ్యాహ్న భోజన పథకం, పారిశుద్ధ్య పనులు చూసుకోవడం తదితర పనులన్నీ అమ్మ ఆదర్శ కమిటీలే చూసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందునా కమిటీల సన్నాహక ఏర్పాట్లు చూసుకోవాలని, ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం ఏర్పాటు చేయాలన్నారు.

విధులపై అవగాహన అవసరం..

పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల వ్యయానికి సంబంధించి విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి పూర్తి అవగాహన అవసరమని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల విధులపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

నర్వ/మూసాపేట/కృష్ణ/నారాయణపేట రూరల్/నవాబ్‌పేట, మార్చి 14 : నర్వ మండలం సీపూర్, మూసాపేట మండలం పోల్కంపల్లి, కృష్ణ మండలం గుడెబల్లూర్, తంగిడి, కున్సి, నారాయణపేట మండలం శేర్నపల్లి, నవాబ్‌పేట మండలం ఇప్పటూర్ గ్రామాల్లోని ఆయా ప్రాథమిక పాఠశాలల్లో గురువారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి వారికి పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు,

బాల్యవివాహాలను అరికట్టాలి

- నారాయణపేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్

మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, మార్చి 14 : అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బేటీ పడావో బేటీ బచావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్యవివాహాలతో అనేక సమస్యలు ఎదురవుతాయన్నారు. బాల్య వివాహాలు చేసినా, సహకరించినా, ప్రోత్సహించినా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బడిబయటి పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి చదువు కొనసాగేలా చూడాలన్నారు. బాల్యవివాహాలు అరికట్టేందుకు పోలీస్‌శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. బాల్యవివాహాలు, మహిళా నేరాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి మహిళా సాధికారత సాధించాలన్నారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ అశోక్ శ్యామల, లేబర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, జీసీడీవో పద్మనళిని, ఎస్సైలు వసంత, సునీత, సఖి సెంటర్ టీం, షీటీం, భరోసా సెంటర్ టీం, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

క్రైం ఖబర్

చిక్కిత పొందుతూ యువకుడి మృతి

మిడ్జిల్, మార్చి 14 : పురుగుల మందు తాగి చిక్కిత పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని మసిగుండ్లపల్లిలో చోటుచేసుకున్నది. ఎస్సై ఆనంద్ వివరాల ప్రకారం మసిగుండ్లపల్లికి చెందిన రమేశ్(18) ఈనెల 11న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చిక్కిత కోసం జిల్లా దవాఖానకు తరలించారు. చిక్కిత పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

మూసాపేట, మార్చి 14 : మూసాపేట జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం జరిగి పరిస్థితి విషమంగా మారింది. స్థానికులు కథనం మేరకు ఫీరోజ్ అనే యువకుడు అడ్డాకులలో వారి మామ వాళ్ల చికెన్ సెంటర్ పనిచేస్తూ, కబడ్డీ జిల్లా స్థాయిలో పోటీల్లో అడుతున్నట్లు తెలిపారు. కాగ గురువారం మూసాపేట జాతీయ రహదారిపై వెళ్తుండగా ముందు వెళ్తున్న టాటా ఏసీ ఆటో సడన్ బ్రెక్ వేయడంతో ఆటోను ఢీకొని తీవ్రంగా గాయపడాడు. గమనించిన స్థానికులు ఫీరోజ్‌ను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎస్‌కు అంబులెన్స్‌లో తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉందని, హైదరాబాద్‌కు తరలించాలని అక్కడి వైద్యులు సూచించినట్లు తెలిపారు. అయితే పూర్తి వివరాల తెలియాల్సి ఉంది.

వెల్డింగ్ చేస్తుండగా ట్యాంకర్ పేలి..

భూత్పూర్, మార్చి 14 : పట్టణ కేంద్రంలో శ్రీవిఘ్నేశ్వర ట్రాలీవర్క్స్ షాపు వద్ద ఓ కెమికల్ గ్యాస్ ట్యాంకర్‌కు వెల్డింగ్ చేస్తుండగా పేలిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ట్యాంకర్ లీక్ అవుతుందని గురువారం డ్రైవర్ నారాయణ(రాజస్థాన్) ఖాళీ ట్యాంకర్ మూతలు తీయకుండా వెల్డింగ్ చేయిస్తుండగా ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలింది. డ్రైవర్ నారాయణతోపాటు పక్కనే పంచర్ పని చేసే భూత్పూర్‌కు చెందిన అర్బాజ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించారు. ఇందుకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

మిడ్జిల్, మార్చి 14 : మండలంలోని మల్లాపూర్ నుంచి బొలేరా వాహనంలో 9క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా బుధవారం రాత్రి ఎస్సై ఆనంద్ పట్టుకున్నారు. గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ వెంకటేశ్వర్‌రెడ్డి బియ్యాన్ని పరిశీలించి సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

గడ్డివాము దగ్ధం

దామరగిద్ద, మార్చి 14 : మండంల కేంద్రానికి చెందిన విజయ్ పొలంలో పశువుల కోసం గడ్డివాము నిల్వ చేసుకున్నాడు. గురువారం గడ్డివాముపై ఉన్న కరెంటు తీగలు రాజుకొని నిప్పురవ్వలు పడి పశుగ్రాసం మొత్తం దగ్ధమైంది.

పాఠశాల వార్షికోత్సవం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జెడ్పీ సీఈవో

నారాయణపేట రూరల్, మార్చి 14 : మండలంలోని జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం కనకప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జెడ్పీ సీఈవో శైలజ, ఏఎంవోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్వో శ్రీనివాస్, భానుప్రకాశ్, జీహెచ్ఎంలు వేణుగోపాల్, బాలకిష్టప్ప, రిటైర్డ్ డీఈవో జగదీశ్, మేధ ట్రస్టు సభ్యులు జాన్సన్, భరత్ ఉన్నారు.

మద్దతు ధర గ్యారెంటీ చట్టం తేవాలి

నారాయణపేట టౌన్, మార్చి 14 : స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా పంటలకు మద్దతు ధర గ్యా రెంటీ చట్టం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజ న్ కార్యదర్శి కాశీనాథ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులుగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌర స్తా నుంచి మున్సిపల్ పార్క్ వరకు ర్యాలీ ని ర్వహించి మహా పంచాయతీ కార్యక్రమం చే పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రధాని నరేంద్రమోదీ ఢిల్లీ ఉద్యమం సందర్భంగా దేశ రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్వీర్యం చేస్తున్నారన్నారు. బీజేపీ రైతు, కార్మిక, ప్రజా వ్య తిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఏఐపీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా అధ్యక్షుడు సలీం, ప్రధాన కార్యదర్శి గోపాల్, పీవోడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, రాము, బాల్‌రాం పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులపై ఇంటర్ స్టూడెంట్స్ దాడి

- జడ్చర్ల గురుకుల కళాశాలలో ఘటన

జడ్చర్ల టౌన్, మార్చి 14 : విద్యార్థుల మధ్య జరిగిన గొడవ కలకలం రేపిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో చోటు చేసుకున్నది. బాధిత విద్యార్థుల కథనం మేరకు.. జడ్చర్ల మండలం పోచమ్మగడ్డ తండా వద్ద ఉన్న బాలానగర్ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో బుధవారం రాత్రి ఓ ఇంటర్ విద్యార్థికి ఎదురుపడ్డ పదో క్లాస్ విద్యార్థి 'అన్నా' అని సంబోధించకపోవడం గొడవకు దారితీసింది. ఈ క్రమంలో మాటామాటా పెరిగి విద్యార్థులు పరస్పరం గొడవపడ్డారు. పదో తరగతి విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ విషయాన్ని బాధిత విద్యార్థులు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించటంతో గురువారం ఉదయం గురుకులం వద్దకు చేరుకొని ఉపాధ్యాయులను నిలదీశారు. కొంతకాలంగా గురుకుల కళాశాలలో సీనియర్లు, జూనియర్ విద్యార్థులను వేధిస్తున్నారని ఆరోపణలు వస్తున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు సీనియర్లు రాత్రిళ్లు మద్యం తాగి విద్యార్థులపై వేధింపులకు పాల్పడుతున్నా ప్రిన్సిపాల్ పట్టించుకోవటం లేదని విద్యార్థి సంఘాలు మండిపడ్డాయి. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన చెందారు. కాగా గురుకుల పాఠశాలల జిల్లా అధికారిణి ఫ్లోరెన్స్, పోలీసులు జడ్చర్ల గురుకులానికి చేరుకుని విచారణ చేపట్టారు. వారి తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

చట్టాలపై అవగాహన అవసరం

నారాయణపేట, మార్చి 14 : చట్టం దృష్టిలో అందరూ సమానమేనని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేశ్, చీఫ్ లీగల్ అండ్ సెషన్స్ కౌన్సిల్ అడ్వకేట్ లక్ష్మీపతిగౌడ్ అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు, పిల్లలకు సెన్సిటైజేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరికీ తెలిపి ప్రతి ఒక్కరికీ ఉచితంగా న్యాయ సహాయం అందజేయాలన్నారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ శివశంకర్, పీఎల్‌వీ హాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

దేవరకద్ర, మార్చి 14 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఊర్మిళ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 28 నుంచి ప్రారంభమైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారంతో ముగిసినట్లు పేర్కొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగించుకోవాలి

మరికల్, మార్చి 14 : ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగించుకోవాలని మరికల్ సీఐ రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మట్లాడుతూ కేంద్ర సాయుధ బాలగాలు మార్చ్‌ఫాస్ట్‌ను నిర్వహించినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వె